01ATP03_01ATP03.qxd 03-02-2024 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 04 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

దేశంలోనే ఆదర్శ సిఎం జగన్

- పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువుకోకూడదా
- చంద్రబాబుపై మంత్రి పెద్దిరెడ్డి ఫైర్
- మైనార్టీలకు మేలు చేసింది వైఎస్ఆర్, జగన్

ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ

హిందూపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నవరత్నాల పథకాలతో రెండు లక్షల 53 వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసి దేశంలోనే మొట్టమొదటి ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారని రాయలసీమ వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభివర్ణించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీలో శనివారం మంత్రి పర్యటించి 38 వార్డుల సమీక్షల్లో భాగంగా ఏడు చోట్ల తెలుగుతల్లి సర్కిల్, కెవిఆర్ ఫంక్షన్‌హాల్, చర్చి గ్రౌండ్, సూగూరు, రహమత్‌పురం, వైసిపి కార్యాలయం ప్రాంగణం, శ్రీవాసవి ధర్మశాలలో పాల్గొని ప్రసంగించారు. హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలను మహిళామణులు గెలిపించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలే కదా ఏమి అభివృద్ధి చేస్తారని సందేహం వద్దని, తాను ప్రత్యేకంగా హిందూపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. నాడు టిడిపి పాలనలో జన్మభూమి కమిటీలు దోచుకుంటే నేడు జగన్ పాలనలో వాలంటీర్ల ద్వారా లబ్దిదారుల ఇళ్ల వద్దకే పథకాలు అందిస్తున్నారని వివరించారు. దివంగత వైఎస్ఆర్ 5 శాతం రిజర్వేషన్లు ముస్లింకు కేటాయిస్తే చంద్రబాబు అడ్డుపడి సుప్రీంకోర్టుకు వెళ్లి 4 శాతానికి తగ్గేలా చేశారని గుర్తు చేశారు. మైనార్టీల పక్షపాతిగా జగన్ ఉప ముఖ్యమంత్రితో పాటు ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. విద్యా సంస్కరణల్లో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంను జగనన్న ప్రవేశపెడితే చంద్రబాబు ఎద్దేవా చేశారని, నీ పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదవలేదా అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినందుకు మరోసారి మిమ్మల్ని మోసం చేసేందుకు చంద్రబాబు మీ వద్దకు వస్తాడని, ఇంటికో కాదు, అర్ధ కేజి బంగారం ఇస్తానని కూడా చెబుతాడన్నారు. ఆ మోసకారి మాటలు నమ్మవద్దన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా చంద్రబాబు నెరవేర్చలేదని అయితే జగన్ ఇచ్చిన హామీల్లో అన్ని అమలు చేశారన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా వున్న బాలకృష్ణ పద్దేళ్లలో 20మార్లు వచ్చి వుండడన్నారు. 40 ఏళ్లుగా ఇక్కడ ఎమ్మెల్యేగా టిడిపిని ప్రజలు గెలిపిస్తున్నప్పటికి హిందూపురం ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్న విషయం ప్రజలు గ్రహించి ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు కురుబ దీపిక, శాంతమ్మలు మాట్లాడుతూ స్థానికంగా వుండి ప్రజలకు సేవ చేస్తామని తమను గెలిపించాలని కోరారు. కాగా మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి నేతృత్వంలో బహిరంగసభల నిర్వహణ జరిగింది. కౌన్సిలర్ శివకుమార్ తదితరుల ఆధ్వర్యంలో గజమాలతో మంత్రిని సత్కరించారు. అదేవిధంగా మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా కూడా గజమాలతో సన్మానించారు. 31వవార్డులో పలువురు పేదలకు ఇళ్ల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సదస్సులో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ ఫిర్దోస్‌ఖలీల్, అబ్దుల్‌గని, జనార్ధన్‌రెడ్డి, మధుమతిరెడ్డి, వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, కౌన్సిలర్లు మారుతిరెడ్డి, మదన జయప్ప, ఆసిఫ్, నాగరాజు, మల్లికార్జునగౌడ్, రామచంద్ర, గిరీష్, నాగేంద్రబాబు, షాజియా, రోషన్, శ్రీపేటా వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ నవీన్, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, పృథ్వీరెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, శ్రీరామరెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, వాటర్ నరేష్, డాక్టర్ బాష, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతలో డిఎస్సీ అభ్యర్థుల ఆందోళన ఉగ్రరూపం

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన
- భారీకేట్లు అడ్డుపెట్టినా కలెక్టరేట్ ముట్టడి
- కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లిన అభ్యర్థులు
- ఫలించని పోలీసుల ప్రయత్నాలు

కదం తొక్కి నగరంలో భారీ ర్యాలీ

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో నిరుద్యోగులను దగా చేసే డిఎస్సీ కాదు.. మెగా డిఎస్సీ విడుదల చేయాలంటూ అనంతపురంలో శనివారం నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన డిఎస్సీ, టిటిసి అభ్యర్థులు, నిరుద్యోగులు, నగరంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

టవర్‌క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు వీరి ర్యాలీ కొనసాగింది. సీఎం డౌన్ డౌన్ దగా డిఎస్సీ వద్దు.. మెగా డిఎస్సీ ముద్దు అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు వచ్చి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు అడ్డంగా ఉంచిన బారికేట్లను తొలగించుకొని, పోలీసులను దూసుకుంటూ లోపలికి వెళ్లారు. డివైఎఫ్ఐ నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిరుద్యోగ అభ్యర్థులు మళ్లీ బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. దీంతో పోలీసులకు నిరుద్యోగులకు తీవ్ర తోపులాట జరిగింది. చివరకు వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

నాలుగేళ్లుగా అదిగో డిఎస్సీ.. అంటూ ప్రభుత్వం నాన్చివేత..

గత నాలుగున్నర సంవత్సరాలుగా అదిగో మెగా డిఎస్సీ ఇదిగో మెగా డిఎస్సీ అంటూ ఊరిస్తున్న చివరకు మినీ డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నయవంచన చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్రనేత రామన్న విమర్శించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరుద్యోగులు బైఠాయింపు సందర్భంగా డివైఎఫ్ఐ నేతలు మాట్లాడారు. రామన్న మాట్లాడుతూ.. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డిఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స ఇళ్లు ముట్టడి, ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి, దీక్షలు

మిగతా 2 లో...

కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపలికి చొరబడి నిరసనవ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

సైకో జగన్ పాలనను పారదోలుదాం..!

బీసీ సభలో మాటాలడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- తెదేపాతోనే బీసీలకు రక్షణ ఉంటుంది...రక్షణ చట్టం తెస్తుంది
- పేరుకే బీసీలకు పదవులు..పెత్తనం అగ్ర కులాల నాయకులది..
- ఆత్మకూరు జయహో బీసీ సభలో మాజీ మంత్రి పరిటాల సునీత

ఆత్మకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఓటు బ్యాంక్‌గా ఉన్న బీసీలలో తమ పట్టు ఏ మాత్ర ం తగ్గలేదని నిరూపించుకునేందు టీడీపీ సిద్ధమయ్యింది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో గల కనకదాస కళ్యాణ మండపంలో శనివారం జరిగిన జయహో బీసీ సభలో మాజీ మంత్రి తెదేపా నాయకురాలు పరిటాల సునీత పాల్గొన్నారు. ముందుగా ఆత్మకూరులో మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో బీసీ సోదరులు వందలాది మంది కార్యకర్తలు, నాయకులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ సోదరుడు రంగయ్య ఆధ్వర్యంలో జయహో బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ బీసీలను అడుగడుగునా మోసం చేస్తూ, వారిపై దాడులు చేస్తున్న కుటుంబం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబం అని మండిపడ్డారు. సొంత మండలంలోని బీసీలకు న్యాయం చెయ్యలేదన్నారు. వైఎస్ఆర్ పాలనలో వివిధ కార్పోరేషన్లను ఏర్పాటు చేసిన్నామని గొప్పలు చెప్పుకుంటున్నాగాని, వారికి కనీసం వారి కార్యాలయాల్లో కుర్చోడానికి కుర్చీలు కూడా లేవని ఎద్దేచేశారు. బీసీ కోసమే పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు. బీసీల్లో ప్రధానమైనా కులమైన బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలియజేశారు. రాప్తాడు నియోజవర్గంలో బీసీలకు రక్షణ లేకుండా పోచిందని, అనేక మందిపై బీసీలపై దాడులు, అక్రమ కేసులు పెట్టిన విషయాన్ని కార్యకర్తలకు తెలియ జేశారు. ప్రతి కార్యకర్తకు

మిగతా 2 లో...

ఎంపి సీట్లు మా కొద్దంటున్న టిడిపి జిల్లా నేతలు



మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి ఎంపి సీట్ల విషయం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం లోక్ సభ స్థానం నుంచి శ్రీనివాసులు, హిందూపురం లోక్‌సభ స్థానం నుంచి బికె పార్థసారథిని బరిలోకి దింపే అవకాశం ఉందని మీడియాలో వస్తున్న వార్త కథనాలను మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి వేరువేరుగా బహిరంగంగా ఖండించడం అంశంగా మారింది. తాను హిందూపురం పార్లమెంట్‌కు కాదు పెనుకొండ అసెంబ్లీ నుంచి అని బికె.పార్థసారథి చెబుతుండగా తాను అనంతపురం లోక్‌సభ కాదు రాయదుర్గం అసెంబ్లీకే నని కాలువ శ్రీనివాసులు చెబుతున్నారు. తమకు అసెంబ్లీ సీట్లు వస్తాయని ఇద్దరు విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి చెప్పడం రాజకీయ వర్గాల్లో మారింది. అనంతపురం టిడిపి అధ్యక్షులు రాయదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కాలువ శ్రీనివాసులు, రెండు రోజుల క్రితం ఒక ప్రకటన చేస్తూ రాయదుర్గం అసెంబ్లీ స్థానం నుంచి తానే బరిలో ఉంటానని ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో

మిగతా 4 లో...

- అసెంబ్లీ స్థానాలకు వెళ్లేందుకే కాలువ, బికె మొగ్గు
- మాకు అసెంబ్లీ టికెట్టు వస్తాయని బికె, కాలువ బహిరంగ ప్రకటన
- తమకు ఎంపి సీట్లు వద్దంటూ సోషల్ మీడియాలో ప్రచారాన్ని నమ్మొద్దు అంటూ కార్యకర్తలకు హితవు

సిద్ధం సభను విజయవంతం చేయండి

- నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు - రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం సిద్ధం సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి వైకాపా నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని రామాలయం దేవాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దీవెనలతో నియోజకవర్గ సమన్వయ కర్తగా వీరాంజినేయులు నియమితులయ్యారన్నారు. 2019లో మీ అందరి దీవెనలతో జొన్నలగడ్డ పద్మావతిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన విధంగానే వీరాంజినేయులను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన జరుగుతూ ఉంటే ప్రతిపక్షాలు ఏకమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేంఉదుకు మనందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారుప. ఈ నెల 10వ తేదిన జిల్లాకేంద్రంలో జరగబోయే సిద్ధం సభకు భారీగా వైకాపా నాయకులు, కార్యకర్తలతు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. వైకాపా నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. అందరూ దీవెనలు అందించాలని వైకాపా నాయకులు, కార్యకర్తలను కోరారు. అనంతరం సిద ం సభ పోస్టర్లను విడుదల చేశారు.

నేటి నుంచి మండల వ్యాప్తంగా పర్యటన

మండల వ్యాప్తంగా నేటినుంచి అన్ని గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పర్యటించనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని కలవనున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీళ, ఎంపిపి యోగేశ్వరి, వైఎస్ఆర్ సిపి మహిళా నాయకురాలు బండి లలితా కళ్యాణి, మాజీ మండల కన్వీనర్ చెన ్నకేశవులు, శ్రీనివాసులు నాయక్, రవికుమార్‌నాయక్, తరిమెల భాస్కర్‌రెడ్డి బండమీదపల్లి నరసింహారెడ్డి, తిరుపతయ్య, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, సర్పంచు వెంకటరాముడు, గోపాల్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగ ్రాజు, మల్లికార్జునరెడ్డి, ఉపసర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలు

క్రీడా కారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడలు శనివారం విజయవంతంగా ముగిశాయి. పుట్టపర్తి పట్టణ పరిధిలోనిప్రశాంతి గ్రామ్ వై జంక్షన్ వద్ద ఉన్న మైదానంలో నిర్వహించిన ఈ క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ క్రీడల్లో 680 మంది క్రీడాకారులు పాల్గొనగా, సచివాలయ, మండల, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో ప్రతిభకనబరచిన 120 మంది క్రీడాకారులు ఈ నెల 9వ తేది నుండి 16వ తేది వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా క్రీడలను విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధం జరుగుతోంది..

మీరే జగన్ గొంతుగా మారాలి

- డ్వాక్రా మహిళలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది
- ప్రజలకు జరిగిన మేలును వివరించాలి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో మరో 70 రోజుల్లోపు ప్రజా యుద్ధం జరగబోతోందని మీరే జగన్ గొంతుగా మారాలని వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహిళలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురంలో వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత ఉత్సవాలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం, అనంతపురం రూరల్, రాజీవ్ కాలని రుద్రంపేట పంచాయితీల పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో అధికారం కోసం చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించడంతో అనేక మహిళా సంఘాలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో మహిళా సంఘాలకు అధికారంలోఎకి రాగానే ఆదుకుంటామని ఇచ్చిన మాట మేరకు నాలుగు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ.25,700 కోట్లు అందించారన్నారు. ఒక్క అనంతపురం నియోజకవర్గంలోనే వైఎస్ఆర్ ఆసరా ద్వారా మహిళా సంఘాలకు రూ.101 కోట్లు అందించారని గుర్తు చేశారు. 56 నెలల వైసీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా, పార్టీలుకులాలకు అతీతంగా మేలు చేకూరిందన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమం కోసమే నియోజకవర్గంలో 23వేల ఇంటి పట్టాలను అందించి పేదల సొంతింటి కలను సాకారం చేశామన్నారు. నగరానికి దీటుగా నియోజకవర్గంలోని నాలుగు పంచాయితీల్లో రూ.80 కోట్లకుపైగా ఖర్చు చేసి రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేశామని, మా పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి

మిగతా 4 లో...

02ATP27_02ATP27.qxd 03-02-2024 PM 11:27 Page 1

రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ఇంటింటికి మెట్టు ప్రచారం...

కణేకల్లు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

ఏపిఐఐసి చైర్మెన్, రాయదుర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు కణేకల్లు మండల కళేకుర్తి గ్రామం మరియు రచ్చుమర్రి, ఆదిగానిపల్లి లో పర్యటించిన వైసీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం కళేకుర్తి గ్రామంలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులకు సంబందించి కరపత్రాలను మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి మరోసారి వైసీపీని ఆదరించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కళేకుర్తి గ్రామం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ ఉషారాణి, నాయకులు జయరాంరెడ్డిలు కోరారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ కె.ఉషారాణి, గ్రామ సర్పంచ్ కె.బాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి బోయ మరెన్న, వైస్ సర్పంచ్ బోయ రామిరెడ్డి, మాజీ ఎంపిపి రాజుగోపాల్‌రెడ్డి, జడ్పిటిసి పద్మావతి, మండల కన్వీనర్ చిక్కన్న, యర్రగుంట కేశవరెడ్డి, సొసైటి ఛైర్మెన్ పైనేటి తిమ్మప్ప, సొల్లాపురం సర్పంచ్ బాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఫణీంద్ర, వైసీపీ నాయకులు బద్రి, మండల మైనార్టీ కన్వీనర్ రావూఫ్, మాజీ సొసైటి ఛైర్మెన్ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపిటిసి కళేందర్, కోఆప్షన్ నెంబర్ శర్మన్, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశులు, వైసీపీ నాయకులు రామిరెడ్డి, పూలచెర్ల బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి....

రాయదుర్గం, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ కరుణకుమారి తదితరులు...

రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల స్థితిగతులపై శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక రాధాక్రిష్ణ హైస్కూల్, బాలగంగాధర తిలక్ బాలికల ఉన్నత పాఠశాల దాంతో పాటు పలుచోట్ల పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, ఇంటర్‌నేట్ సౌకర్యం, తాగునీరు తదితర సౌకర్యాలను ఆమె ఆరా తీశారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పూలకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాయదుర్గం పట్టణానికి చెందిన 32వ వార్డు కౌన్సిలర్ కొంతం దేవరాజ్ తమ్ముడు వినోద్ కుమారుడు ఆనీష్‌క్రితిక్ పుట్టిన రోజు సందర్భంగా ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి చేతుల మీదుగా నోటుపుస్తకాలు, జామెట్రిబాక్స్, పెన్నులు, ప్యాడ్స్ అందజేశారు. శ్రీ కల్కి మానవసేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా కల్కి మానవసేవా సమితి ఆధ్వర్యంలో మెట్టు గోవిందరెడ్డికి పూలమాలలు వేసి, దుశాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, ఎంపిపి తండ్రి రామప్ప, రాజు, టౌన్ కన్వీనర్ శివప్ప, కొంతం దేవరాజు కుటుంబ సభ్యులు, హెడ్‌మాస్టర్ శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్లు, ఇన్‌చార్జ్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు...

ఆంధ్ర సరిహద్దున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యంను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారి వద్ద నుండి 288(90)ఎంఎల్ కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాదీనం చేసుకన్నట్లు ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన తెలిపిన వివరాలు ఇలా కణేకల్లు మండలంలోని 43ఉడేగోళం గ్రామానికి చెందిన పెద్ద ఆంజినేయగారి వన్నూరుస్వామి, మణికంత అనే ఇద్దరు వ్యక్తులు కర్ణాటక నుండి అక్రమంగా మద్యం ప్యాకట్లను తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో వారిని మండలంలోని ఉంతకల్లు క్రాస్ వద్ద అరెస్‌చేసి మద్యం ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని వారిపై కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, జగదీష్, కానిస్టేబుల్ రవి తదితరులు ఉన్నారు.

భక్తితోనే మానవులకు మోక్షం.. బండి...

రాయదుర్గం, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

శివమాల స్వాముల దీక్షపూజలో పాల్గొన్న నాయకుల బండి క్రిష్టప్ప...

మానవులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భగవంతుడిని భక్తితో పూజలు చేస్తూ భక్తి మార్గంలో ఉంటే మోక్షం సాధ్యమవుతుందని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని జేఆర్ఎస్ కాలనీలో శివమాల దీక్షాపరులు తుకేష్ స్వామి స్వగృహంలో శివదీక్షాపరులైన శివ సాములు దీక్ష పూజలు నిర్వహించారు. శివ స్వాముల ఆహ్వానం మేరకు ఆయన మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్‌తో కలిసి శివ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మానవులైన మనం స్వార్థంవిడనాడి మానసేవే మాధవసేవగా తమవంతు సహకారంగా ఇబ్బందుల్లోఉన్న వారిని ఆదుకుంటూ జీవనంలో భక్తి బావనతో ముందుకు సాగడం వల్ల జీవితం ధన్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శివమాల దీక్షలో ఉన్న స్వాములు నిర్వహించిన పూజల్లో పాల్గొని సేవలు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో పాటిల్ అజయ్ కుమార్‌రెడ్డి, పలువురు శివమాల దీక్షపరులైన స్వాములు పాల్గొన్నారు.

25 వేలకు చింత చెట్ల వేలం

అమరాపురం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:

మండల పరిధిలో హలుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని చింత చెట్ల పలసాయాన్ని స్థానికసర్పంచ్ హనుమక్కఆధ్వర్యంలో ఈఓఆర్‌డి నాగముణి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబులా సమక్షంలో వేలం పాట శనివారం జరిగింది.ఈ సందర్భంగా చింతపల సాయాన్ని రామకృష్ణ,సిద్దేశ్వర్‌లు వేలం పాట యందు 25 వేలకు దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు...

కణేకల్లు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

చెక్కును అందిస్తున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి....

మండల పరిధిలోని నల్లంపల్లి గ్రామానికి చెందిన కె.విజయలక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆ నిధులు మంజూరు కావడంతో శనివారం ఏపిఐఐసి ఛైర్మెన్, వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి రూ.1.30లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి చెక్కును అందించడంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మెట్టు మాట్లాడుతూ పేదవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని చెప్పి ఆదుకునే గొప్ప హృదయం ఉన్న నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేద జీవితాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగులు నింపుతోందన్నారు. ఆపద కాలంలో ఈ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదపలో ఉన్నప్రతి ఒక్కరికి చేదోడుగా ఉంటూ ఆదపలో అన్నలా సంక్షేమ పథకాలతో ఆదుకోవడానికి ఎప్పుడు ముందుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పద్మనాభరెడినడ, పరమేశ్వర, మల్లికార్జున, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓగా రఘునాథ్....

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

విధుల్లో చేరిన ఎంపిడిఓ రఘునాథ్...

డి.హీరేహాళ్ మండల ప్రజా పరిషత్ అధికారిగా జి.రఘునాథ్ విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. శనివారం ఆయన ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఎం.బాస్కర్‌బాబు నుండి బాధ్యతలు స్వీకరించి ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా పని చేస్తున్న బాస్కర్‌బాబు విడపనకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో పాలనాధికారి బలరాంరావు ఉన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శ్రీ చైతన్య పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజిఎం సుబ్బారెడ్డి, పిడి మురళీ పాల్గొన్నారు. ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు మానసికంగా ఎదగాలంటే విద్యతోపాటు క్రీడలు కూడా అవసరము మన దైనందిన జీవితంలో వ్యాయామం, యోగా చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఉల్లాసంగా ఉంటామని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడి మురళీ మాట్లాడుతూ.. నేటి మన సమాజంలో విద్యార్థులు తమ జ్ఞానాన్ని పుస్తకానికే పరిమితం చేయకుండా ఆటలలో కూడా బాల్యాన్ని గడపాలని తెలిపారు. తర్వాత ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి, పిడి మురళీ క్రీడా జ్యోతి వెలిగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్‌కుమార్, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జ్ లీలావతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ హేమలత, పీఈటీలు అశోక్, హరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ అభివృద్ధిపై శిక్షణ

బెలుగుప్ప, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మండల అభివృద్ధి అధికారి సుబ్బరాజు

మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజు గ్రామ పంచాయితీ అభివృద్ధిపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణలో విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో 19 పంచాయితీలకు చెందిన పంచాయితీ కార్యదర్శిలు, ప్రజా ప్రతినిధులు హెల్పర్లు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ అభివృద్ధిని ఏ విధంగా తీసుకోవాలని సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యాన వన శాఖ అధికారులు

మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో శనివారం రోజు జిల్లా శాస్త్ర వేత్త కెవికె శాస్త్ర వేత్తలు యుగంధర్, ఉద్యానవన శాఖ అధికారి కృష్ణతేజ మామిడి తోటను పరివీలించి రైతులకు ఈ మామిడి తోటల్లో పూత దశకు వచ్చినప్పుడు మామిడిచెట్టుకు ఒక కెజి వేప పిండిని చెట్టు దగ్గర ఉన్న స్థలంలోకి వేయాలని అది వేయడం వల్ల క్రిమి సంహారక జీవులు నశించి పోతాయని తెలిపారు. ప్లోరోపైరస్ మిథలీన్ పైరడిన్ 100 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈగ పండు నివారించడానికి కొన్ని రసాయనిక పదార్థాలలో నీటిని కలియబెట్టి పిచికారి చేయాలని తెలియజేశారు. మామిడి చెట్టుపై కొమ్ములు, ఆకులు ఎండిపోయిన వాటిని పూర్తిగా కాల్చివేసి గుడి పురుగును క్లోరోపైరస్‌ను నీటితో కలిపి పిచికారి చేయాలని వారికి తెలియజేశారు. ఆకులపై తెల్లమచ్చలు, నల్లమచ్చలు ఉ న్నప్పుడు కార్బటైటెడ్ 100 మి.గ్రా ఒక లీటరులో కలియబెట్టి పిచికారి చేయాలని తెలిపారు. శాస్త్రజ్ఞుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రంలో పని చేసే ఉద్యోగులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కంబదూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో శనివారం కళ్యాణదుర్గ ఆర్డిఓ రాణి సుస్మిత ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ఓటరు జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేసి తప్పు ఓప్పులను సవరించుకోవాలని సూచించారు. ఓటర్లకు సంభందించిన పేపర్లను సక్రమంగా జతపరచాలన్నారు.ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఎలెక్రీన్ డిప్యూటి తహాశీల్దార్ నారాయణ స్వామి, బూత్ లెవల్ అధికారులు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆలయ ఛైర్మన్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మంత్రికి పుష్పగుచ్చం అందచేస్తున్న రామానందన్

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం హిందూపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి ఆలయ ఛైర్మన్ కరణం రామానందన్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బింగిపల్లి రోడ్డులో గల జటాయువు ఘాట్‌లో నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించాలని, అదేవిధంగా జటాయువు ఘాట్‌కు కావాల్సిన సౌకర్యాలు ఆలయ అభివృద్ధి కొరకు సహకరించాలని మంత్రికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి

హిందూపురం ఎంపిడిఓగా వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ నరేంద్ర బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కర్నూల్ జిల్లా అవుకు నుండి ఇక్కడికి బదిలీపై వెంకటేశ్వర్‌రెడ్డి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓకు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అంబికాకు హిందూపురం పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం సీనియర్ టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణకు కేటాయించాలని కోరుతూ మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభం నుండి స్థానికులకు అవకాశం కల్పించాలని పలుమార్లు కోరుతున్నామన్నారు. అయినా స్థానికేతరులకే హిందూ పురం ఎంపి స్థానాన్ని కేటాయించడం జరుగుతోందన్నారు. పార్లమెంట్ స్థానాన్ని స్థానికుడైన అంబికా లక్ష్మినారాయణకు ఇవ్వాలని కోరామన్నారు. ప్రస్తుతం అంబికా లక్ష్మినారాయణ బలమైన సామాజిక వర్గానికి చెందిన వాడు అన్నారు. తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూనే వున్నారన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా వుంటున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా నియోజకవర్గం పరిధిలో అంబికా నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో వుంటున్నారన్నారు. కావునా అంబికా లక్ష్మినారాయణకే తెలుగుదేశం పార్టీ ఎంపి స్థానాన్ని కేటాయించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, మారుతిప్రసాద్, సిటీ ఆంజనేయులు, నాగలింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, షెక్షావలి, బయన్నపల్లి రవి, సర్పంచు సిద్దార్థ్, అంగడి అంజి, బుల్లెట్ రవి, ఎన్‌బికె మూర్తి, జనసేన బాలాజీ, కొండూరు అశ్వర్థప్ప, శ్రీరాములు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెవైఎం మండల కమిటీ ఏకగ్రీవం

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఎన్నికైన నూతన కమిటీ

లేపాక్షి మండల బిజెపి యువమోర్చా మండల కమిటీని లేపాక్షి మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో ఐకత్య ప్రధానమన్నారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల భారతీయ జనతా యువమోర్చా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెవైఎం మండల కమిటీని ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. బిజెవైఎం మండల అధ్యక్షులునిగా రాజు, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, ఈశ్వర్‌ప్రసాద్, రమేష్, రవి, ప్రధాన కార్యదర్శులుగా అమర్నాథ్, రాజు, కార్యదర్శిగా కళ్యాణ్, ప్రదీప్, ప్రవీణ్, సజ్జి, పవన్‌కుమార్, హరి, సుభాష్, గణేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా కీర్తన, కళాశాల సెల్ సభ్యులుగా చెన్నకేశవ, తదితరులను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

నేడు లేపాక్షి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ నృత్యాలు

- హాజరుకానున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సాంప్రదాయకళలను ప్రోత్సహించడంలోభాగంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు సాంప్రదాయ నృత్యాలు నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. లేపాక్షి ఆలయాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ మరోసారి సన్నమద్దమవుతున్నట్లు జయప్ప తెలిపారు. ఆయన డ్యాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆలయంలో నిర్వహించేవారు. ప్రస్తుతం ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకు లేపాక్షి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఈ కార్య క్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసిన ఆర్డిఓ

కంబదూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రాంత చెక్ పోస్టును శనివారం కళ్యాణదుర్గం ఆర్డిఓ రాణి సుస్మిత,డిఎస్పి శ్రీనివాసులతో కలసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న చెక్ పోస్టు వివరాలను పోలీసన అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతే కాకుండా ఏపి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం,నగదు ఇతర అక్రమ రనాణాపై పోలీసులు గట్టిగా ఉంచాలని ఆమె సూచించారు.ఆర్డిఓ వెంట రెవెన్యూ అధికారులు,సిఐ నాగరాజు,ఎస్ఐ అంజనేయులు తదితర అధికారులు ఉన్నారు.

చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న దృశ్యం

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డిఎస్పి

కంబదూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకోని కంబదూరు మండలం లోని ఒంటారెడ్డిపల్లి, చెన్నంపల్లి, కురాకులపల్లి, అయ్యంపల్లి పోలింగ్ కేంద్రాలను శనివారం డిఎస్పి శ్రీనివాసులు పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల లోని మౌలికవసతులగూర్చి అధికారులను అడిగి ఆరా తీశారు.అంతేకాకుండా గ్రామాల్లోని పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.డీఎస్పి వెంట సిఐ నాగరాజు,ఎస్ఐ అంజనేయులు ఉన్నారు.

సైకో జగన్ పాలనను పారుదోలుదాం..!

మొదటిపేజి తరువాయి... పరిటాల కుటుంబం అండగా ఉంటుందని,ఎవ్వరు అధైర్యపడువద్దని కార్యకర్తలకు భరోసా కల్పించారు.తోపుదుర్తి కుటుంబం సహకార డైరీ పేరుతో ఒక్కో మహిళ నుంచి 10 వేలు ప్రకారం 10 కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు.జిల్లాల్లో పరిటాల కుటుంబం ఎంతో మంది బీసీలకు అండగా నిలబడి బీసీ నాయకులను జిల్లా జడ్పీ చైర్మెన్లు,జడ్పీటీసీలు,ఎంటిసిలుగా చేసిన ఘనత

పరిటాల సునీత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సోదరులు

పరిటాల రవీంద్రని పేర్కొన్నారు.పేరూరు డ్యాంకు నీరుందించేందుకు పుట్టకనుమ,సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు కోసం తెదేపా ప్రభుత్వం పాలనలో 804 కోట్లు మంజూరు చేస్తే,వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పుట్టకనుమ క్యాన్సిల్ చేసి,కొత్తగా ముట్టాల,తోపుదుర్తి,దేవరకొండ రిజర్వాయర్లు అంటూ కొత్త ప్రతిపాదన చేశారన్నారు.పోనీ అదైనా చేశారా

సమావేశంలో పాల్గొన్న బీసీ సోదరులు,కార్యకర్తలు,నాయకులు

అంటే ఒక ఎకరా కూడా భూసేకరణ జరగలేదని ఎద్దేచేశారు.రిజర్యాయర్లు పనులు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాన్నారు.804 కోట్లు నిధులు మంత్రి ఉన్న సమయంలో నేను తెస్తే,ఆ నిధులు నేను తెచ్చిన్నాను అని ప్రకాష్‌రెడ్డి ప్రగల్భాలు పలకడమే తప్ప చేసిందేమి లేదన్నారు.జాకీ పరిశ్రమ యాజమాన్యాన్ని 15 కోట్లు డిమాండ్ చేయడంతో 10వేలు మంది మహిళలకు అన్యాయం చేశారని,అందులో బీసీ మహిళలే అత్యధిక మంది ఉన్నారన్నారు.రాక్రీట్ సంస్థ పేరుతో హౌసింగ్‌లో 2 వందల కోట్లు దోపిడి చేశారన్నారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు వచ్చి బటన్ నొక్కుతారు కాని ఇన్సూరెన్స్,ఇన్‌పుట్ సబ్సిడీ,క్రాఫ్ ఇన్సూరెన్స్ రాలేదన్నారు.రైతులకు డ్రిప్,స్పింక్లర్లు ఇవ్వకపోవడంతో ఎంతో మంది ఎస్సీ,బీసీ,ఎస్టీ రైతులు నష్టపోయ్యారని తెలిపారు.ఎన్

సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి

- రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ వెంకటరమణ విజ్ఞప్తి..

కూడేరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ దాదాపుగా 20 రోజులు అనగా డిసెంబర్ 20వ తేది నుంచి జనవరి 8వ తేది వరకు సమ్మె చేయడం జరిగింది. సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటరమణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లు, మండల స్థాయి కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, మెంబర్లు, కెజిబివి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జిల్లా స్థాయి ఆఫీసులో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఇలా అన్ని కేటగిరీల ఉద్యోగులు సమగ్ర శిక్ష ప్రాజెక్టు మొదలైన నాటి నుంచి దాదాపు పది ను ంచి 20 సంవత్సరాలుగా పని చేయుచున్నారు. వారి డిమాండ్ల సాధనకోసం మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ పాలసీ కొరకు దాదాపుగా 20 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాల కలెక్టరేట్ల ఎదుట సమ్మె చేయడం జరిగింది. 20 రోజులపాటు ఉద్యోగుల తమ తమ విధులను బహిష్కరించి అన్ని కార్యక్రమాలు ఆగిపోయే విధంగా సమ్మె సమ్మెలో పాల్గొనడం జరిగిందని, ఈ సమ్మెను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర జేఏసి నాయకులను చర్చలకు ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద జరిగిన చర్చలలో సమ్మె కాలానికి సైతం జీతాలు చెల్లిస్తామని రాష్ట్ర అధికారులు తెలిపారన్నారు. సమ్మె ముగిసిన దాదాపు నెల రోజులు కావస్తున్నా సమ్మె కాలపు వేతనాల బకాయిఇలు ఇంకా చెల్లించలేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్ర అధికారులు వెంటనే గుర్తించి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనం బకాయిలు విడుదల చేయాలని ఆయన విలేకరుల ద్వారా తెలియజేశారు.

పూల వ్యాపారి నౌషాద్‌తో ప్రాణహాని ఉంది

- మీడియాతో వాపోయిన స్టవ్ రిపేరీ షఫి

మాట్లాడుతున్న బాధితులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నగరంలోని పాతూరుకు చెందిన పూల వ్యాపారి నౌషాద్, అనిత కుమారుల నుంచి నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందని స్టవ్ రిపేరీ మహ్మద్ షఫి వాపోయాడు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. తాను పాతూరులోని ప్రభాకర్ కాలనీలో స్టవ్ రిపేరీ షాపు ద్వారా జీవనం సాగిస్తున్నా నన్నారు. కొన్ని రోజుల క్రితం పూల వ్యాపారి నౌషాద్ మా షాపులో స్టవ్ తీసు కున్నారని, సరిగా పని చేయలేదంటూ ఈ నెల 2న తేది శుక్రవారం స్టవ్ వెనక్కు తీసుకుని వచ్చాడు. మరొక స్టవ్ ఇస్తానని, కొంచెం డబ్బులు చెల్లించాలని అడ గడంతో తనపై నౌషద్ దౌర్జన్యానికి ఒడిగట్టారన్నారు. అంతటితో ఆగక తన కుమారులైన ఇర్ఫాన్, ఇమ్రాన్‌లతోపాటు వారి అనుచరులు పిలిపించి ఒక్కసారిగా మీదకుపడి తన తలకు 2 కెజిల గ్యాస్ సిలెండర్‌తో కొట్టారన్నారు. తాను అప స్మారక స్థితిలోకి వెళ్లగానే మా కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ప్రస్తుతం తనకు తల నొప్పి ఎక్కువగా ఉందని వాపోయాడు. ఇదే విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, జిల్లా ఎస్పీని కూడా కలుస్తామని తెలిపారు. పూల వ్యాపారి నౌషాద్, అతని కుమారుల నుంచి తనకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

నూతన సిఐ శివరాముడుకు సన్మానం

కూడేరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నూతన సీఐ శివరాముడును వైఎస్ఆర్‌సిపి ప్రచార అధ్యక్షులుగా చిన్నకొండప్ప శ్రీనివాస్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల గురించి కాసేపు చర్చించారు.

నూతన సీఐ శివరాముడుతో చిన్నకొండప్ప శ్రీనివాస్ నాయుడు

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా దీవించండి

వైసీపీ నాయకులను సన్మానిస్తున్న పూలరంగా

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా దీవించండని శింగనమల నియోజక వర్గం సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు,రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వారితోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని పలకరించండం జరిగిందన్నారు.అనంతరం వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమపాలన మళ్ళీ రావాలంటే జగనన్నకు ప్రజలందరి దీవెనలు అందించాలని వైఎస్సార్సీపీ నాయ కులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సంతో షంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలూరు రమణరెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్,సర్పచు పార్వతి,జెసిఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైస్ఎంపీపీ2 సాకేలక్ష్మినారాయణ,రేకులకుంట నారాయణ స్వామి, మండల కన్వీనర్ నరేష్, పూల నారాయణస్వామి,నందినేనిమల్లి, పెద్దకొండయ్య, పురుషోత్తం, ముసలన్న, కాలవ నారాయణస్వామి,ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, దయ్యాలకుంటపల్లి శివారెడ్డి, రోటరీపురం గంగరాజు, రంగారాయల్,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల కన్వీనర్ వరికూటి కాటమయ్య, నాగలింగ, బుల్లెరాజ,పూలరంగా,తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

పూజల్లో పాల్గొన్న భక్తులు

అమడగూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు దత్తుప్రసాద్ స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్త విలేకరి రమణ కుటుంబసభ్యులతో పాటు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

బిసిలను మోసం చేస్తున్న తోపుదుర్తి కుటుంబం

- వారిపై అక్రమ కేసులు, దాడులు పెట్టి.. హింసించారు
- జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క బిసికి కూడా న్యాయం జరగలేదు
- తేదేపాతోనే బిసిలకు రక్షణ ఉంటుటంది.. రక్షణ చట్టం తెస్తుంది
- ఆత్మకూరు, రాప్తాడు జయహో బిసి సభల్లో పరిటాల సునీత
- రెండు మండలాల్లో సభలకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బిసిలను అడుగడుగునా మోసం చేస్తూ.. వారిపై దాడులు చేస్తున్న కుటుంబం.. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబం అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆత్మకూరు, రాప్తాడు మండల కేంద్రాల్లో జయహో బిసి సభలు అట్టహాసంగా సాగాయి. పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలకు వందలాదిగా పార్టీ నాయకులు తరలివచ్చారు. ముందుగా ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం రాప్తాడులో కూడా భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు.

సొంత మండలాలలో కూడా బిసిలకు న్యాయం చేయలేదు :

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సొంత మండలంలో కూడా బిసిలకు న్యాయం చేయలేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులో జయహో బిసి సభలో ఆమె మాట్లాడుతూ.. బిసిల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు ఎన్టీఆర్.. ఈ రోజు చంద్రబాబు బిసిలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సునీత అన్నారు. బిసి కార్పోరేషన్ల పేరుతో అన్ని కులాల వారికి రుణాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశాడు. అలాగే కుల వృత్తులవారికి పనిముట్లు ఇచ్చి ఆదుకుందన్నారు.

ఇచ్చిన ప్రతిహామీ తప్పిన వ్యక్తి రాప్తాడు ఎమ్మెల్యే :

ఈ ఐదేళ్లలో ఇచ్చిన ఏ హామీని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి నెరవేర్చలేదని పరిటాల



నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత

సునీత అన్నారు. రాప్తాడు జయహో బిసి సభలో ఆమె మాట్లాడుతూ.. ఆ రోజు పరిటాల రవీంద్ర ఎంతో మంది బిసిలకు అండగా నిలబడ్డారన్నారు. చాలా మంది నాయకుల్ని జడ్పి చైర్మన్లుగాను, జడ్పిటిసిలు, ఎంపిటిసిలుగా చేశారన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల రవి ఉన్నారనే ధైర్యం ఉండేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి ఎ మ్మెల్యే ప్రకాష్‌రెడ్డి బిసిలపై దాడులు చేయడం, బెదిరించి ఆస్తులు, పొలాలు లాక్కోవడం వంటివి చేశారన్నారు. ఈ సందర్భంగా కనగానపల్లిలో ఒక బిసి బోయ కులానికి చెందిన వ్యక్తిని అవమానించిన సంఘటనను సునీత ప్రస్తావించారు. ఆసరా పంపిణీ కోసం కనగానపల్లి మండలం చంద్రాచర్ల గ్రామానికి ఎమ్మెల్యే వెళ్లిన సమయంలో ఒక బోయ కులస్తుడు పలు అంశాలపై ఎమ్మెల్యే ప్రశ్నించారన్నారు. ఈ ప్రభుత్వంలో నష్టపోయిన బిసి ఉండడని, అందుకే ఎన్నికల కోసం వారు కూడా ఎదురు చూస్తున్నారని అన్నారు. బిసిలు తలుచుకుంటే ఏం చేస్తారన్నది 2024 ఎన్నికల్లో వైసిపి తెలిసి వస్తుందని సునీత అన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి బెడ్స్ పంపిణీ చేసిన ఎంపీపీ

ఆసుపత్రికి బెడ్స్‌పంపిణీ చేస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి విభాగానికి మూడు బెడ్స్(పరుపులు) ఎంపీపీ సునీత,ఎంపీడిఓ శోభా రాణి ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ వడియంపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అనంతవెంకటరెడ్డి నాన్న దాదిరెడ్డి జ్ఞాపకార్థం ఆసుపత్రికి వచ్చే రోగులకు మూడు పరుపులను అందజేయడం జరిగిందన్నారు.అదేవిధంగ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఆసుపత్రికి త్వారలోనే ఇన్వర్టర్‌కూడ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బుల్లే నారాయణస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్‌రావు, వైద్య సిబ్బంది చెన్నమ్మ, నారాయణనాయక్,ఈశ్వరమ్మ,నాగలక్ష్మి, కిషోర్ కుమార్‌రెడ్డి, తదితిరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆగ్రహం
సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

-మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆందోళన

జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో, ధర్నా చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా గుంజేపల్లి ఫీడర్‌లోని ముదిగుబ్బ, గుంజేపల్లి, పొడరాళ్లపల్లి, మంగళమడక, రామస్వామితాండా, పూజారితాండా గ్రామాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో కోపోద్రిక్తులైన రైతన్నలు శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి అనంతరం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ మనోహర్‌నాయుడు ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్‌ను ముట్టడించి అధికారులను నిర్బందించారు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన ఆరుతడి పంటలు కళ్లెదుటే ఎండిపోతుండడంతో కడుపు మండిన అన్నదాత అధికార యంత్రాంగంపై కన్నెర్ర చేశాడు. తమ సమస్య పరిష్కరించాలని మూడు రోజులుగా అధికారులకు తెలియచేస్తున్నా వారు పెడచెవిన పెట్టడంతో చివరికి బాధిత రైతులే కదం తొక్కారు. ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ముట్టడించడంతో ఎట్టకేలకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తామని అన్నదాతలను శాంతిప్పచేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఎడి ఆనంద్ మాట్లాడుతూ గుంజేపల్లి ఫీడర్‌కు సరఫరా అయ్యే లైన్ స్థానిక గేటు కొట్టాల వద్ద రైల్వే ట్రాక్ కింద వెళ్లడంతో అక్కడ లైన్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని ఆయన తెలిపారు. రైల్వే అధికారుల అనుమతి కోసం రెండు రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నామని ఈ రోజు వారు అనుమతి ఇవ్వడంతో అక్కడ మరమ్మతు చేపట్టామని అయితే అండర్ బ్రిడ్జిలో లైన్ స్ట్రక్ కావడంతో అంతరాయం కలిగిందని తెలిపారు. అయితే ఆగ్రహం చెందిన రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్య క్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. దాదాపు వంద మంది రైతులు వచ్చి ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ముట్టడించి తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ పట్టుబట్టారు. అంతటితో ఆగకుండా రైతులు పంటలు ఎండిపోతున్నాయన్న నెపంతో తీవ్ర ఆందోళనకు ప్రయత్నించగా స్థానిక సిఐ యతేంద్ర తన సిబ్బందితో సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని అన్నదాతలతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చూస్తామని తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు. స్పందించిన ఏడి ఆనంద్ ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ మార్గంగా పాముదుర్తి ఫీడర్ నుండి కొన్ని గ్రామాలకు, రాళ్ల అనంతపురం సబ్ స్టేషన్ నుండి కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అందిస్తామని భరోసా ఇవ్వడంతో అన్నదాతలు శాంతించారు. 4 గంటల వ్యవధిలోనే ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా కావడంతో రైతులు అక్కడి నుండి తరలివెళ్లారు. అండర్ బ్రిడ్జి కింద వెళ్లిన విద్యుత్‌లైన్‌ను మరమ్మతులు చేసి వెంటనే యదావిధంగా విద్యుత్ సరఫరా అందచేస్తామని తెలియచేశారు.

అంబేద్కర్ ఆశయ సాధన జనసేన లక్ష్యం

-అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూ.10 వేల వితరణ

చెక్ అందచేస్తున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అంబేద్కర్ ఆశయ సాధన జనసేన పార్టీ లక్ష్యమని, పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పది వేల రూపాయలను వితరణ చేశారు. నార్పల మండలం గూగూడు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీ సభ్యులు టిసి వరుణ్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన పది వేల రూపాయల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, శింగనమల సమన్వయకర్త సాకే మురళీకృష్ణ, నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ ఎర్రిస్వామి, విగ్రహ కమిటీ సభ్యులు దేవేంద్ర, సాయి, అయ్యప్ప, సన్నీ, రాజు, కుళ్లాయప్ప, రాజశేఖర్, రామయ్య పాల్గొన్నారు.

అనంత సంకల్పంను మీరే పర్యవేక్షణ చేసుకోండి

- హెచ్ఎంలు, ప్రిన్సిపాల్‌కు ఇన్‌చార్జ్ డీఈవో ఆదేశం

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీఈవో వి.నాగరాజు

సమావేశానికి హాజరైన హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నగరంలో జెఎన్‌టియు ఆడిటోరియంలో శనివారం ఫ్యూచర్ స్కిల్స్, పదో తరగతి పరీక్షల సంసిద్ధతపై హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్‌తో ఇన్‌చార్జ్ డీఈవో వి.నాగరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని .అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి అనంత సంకల్పం (ప్రత్యేక తరగతులు) నిర్వహిస్తున్నామని, దీనిని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ పర్యవేక్షణ చేసుకోవాలని ఆదేశించారు. మార్పు చేసిన అనంత సంకల్పం షెడ్యూల్‌ను సక్రమంగా అమలు చేయాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని కోరారు. అలాగే ఫ్యూచర్ స్కిల్స్, ఐఎఫ్‌పి ఫ్యానల్, ట్యాబ్స్, తదితర విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో శ్రీనివాసరావు, శ్రీదేవి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపీవో నాగరాజు,

అంబేద్కర్ గురుకులంపై అసత్య ప్రచారాలు చేయవద్దండి

- ప్రిన్సిపాల్ వెంకటనాయుడు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో కణేకల్లు క్రాస్‌లో ఉన్న ఏపి డా.బిఆర్.అంబేద్కర్ గురుకలంలో వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయకూడదని ప్రిన్సిపాల్ వెంకట నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తమ పాఠశాలకు సంబంధించి కొందరు అసత్య ప్రచారాలు చేశారని, వాటిని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కళాశాల హాస్టల్ విద్యార్థులకు పాలు సక్రమంగా వస్తున్నాయని, గత నెల జనవరి 30న కొన్ని పాలు పాకెట్ల కాల పరిమితి ముగియడంతో వాటిపై అనుమానం వచ్చి వాటిని వాడకుండా ప్రక్కన పెట్టామన్నారు. అంతే కాకుండా తనకు కాంట్రాక్టర్‌తో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. విద్యార్థులకు అందజేయాల్సిన గుడ్లు, ఇతరత్రా సరుకుల విషయంలో నాణ్యత లేకపోతే తాను తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నానని, విద్యార్థుల విద్య,ఆరోగ్య విషయాలపై తాను ప్రత్యేక శ్రద్ధ వహించి అహర్నిషలు కృషి చేస్తున్నానని ప్రిన్సిపాల్ తెలిపారు. దయచేసి ఇకనుంచి ఎవరు గురుకులంపై అసత్య ప్రచారాలు చేయకూడదని విజ్ఞప్తి చేశారు.

మన ఆరోగ్యం మన చేతిలోనే

- జిల్లా జడ్జి జి.శ్రీనివాసులు

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మహిళలు తమ ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని నిరంతరం ఇంట బయట అనేక పనుల ఒత్తిడితోనే కుటుంబ భారంతోనో తమ ఆరోగ్యాలను లెక్క చేయకపోవడం వల్ల ఎంతో మంది మహిళలు అనార్యోం పాలవుతున్నారని తనకు తానుగానే ఆరోగ్యం పరిశుభ్రత, పౌష్టిక ఆహారం మీద దృష్టి వుంచాలని ఫ్యామిలీ కోర్టు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.హరిత అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల కొరకు ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ సానిటరీ పాడ్స్ వెండింగ్ మిషన్, బర్నింగ్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మహిళా న్యాయమూర్తులు పాల్గొని ప్రసంగించారు. ఫోక్సో కోర్టు న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కోర్టుకు నిరంతరం వందలాది మంది మహిళలు, మహిళా ఉద్యోగులు వస్తుం టారని వారి కోసం ఈ మిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అస్టెంట్ సివిల్ జడ్జి నిర్మల మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా తమ సమస్యలను చెప్పుకోవాలని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా ఎదిగిన ప్పుడే తమ కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించ గలరని తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ వీటి మీద మహిళలకు అవగాహన కల్పించాలని ఎంతో మంది మహిళలు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల చిన్నవయసులోనే క్యాన్సర్ బారినపడుతున్నారని తెలి పారు. అనంతరం జిల్లా జడ్జి చాంబర్‌లో ఇంసినేటర్ మిషన్ (బర్నింగ్ మిషన్) ఆయనకు సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ అందచేశారు. అనంతరం విజయసాయికుమార్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా జిల్లా కోర్టు ఆవరణలో మహిళల యొక్క అవసరాలను గుర్తించి బెంగుళూరుకు చెందిన సింధూర ఇంవోషన్ అండ్ టెక్నాలజీస్ సహకారంతో ఈ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో రైల్వేస్టేషన్, బస్టాండ్, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ భాగ్య లక్ష్మి, కోర్టు మేనేజర్ మాధవిలత, వివిధ కోర్టులకు సంబంధించిన సూపరిం టెండెంట్లు, సిబ్బంది ఫిరోజ్‌ఖాన్, సింధూర ఇంవోషన్ అండ్ టెక్నాలజీస్ చిన్నరావు, సాయిట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణనాయక్, నక్కల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

105 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఏడిసిసి బ్యాంకు

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు స్థాపించి 105 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 106 సంవత్సరంలోకి అడుగుపెట్టిందని ఆ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం.లిఖిత సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతుసోదరులు, ఖాతాదారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బ్యాంకు రైతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికై స్థాపించబడి గడిచిన 105 సంవత్సరాలు ఈ మౌళిక సిద్ధాంతాలతో సహకార స్ఫూర్తితో సేదలు అందిస్తున్నామని ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుంటూ అంచలంచెలుగా ప్రగతిని సాధిస్తూ జిల్లాలోనే రైతులకు పరపతి, బ్యాంకింగ్ సేవలు అందిస్తూ రైతులకు ప్రాధాన్యత సమకూరుస్తోందన్నారు. రైతులకు మరింత సేవ అందించేందుకు వారి ఇంటి గడవ వద్దనే రుణాలు అందించడం కోసం సాంకేతిక పరిజ్ఞానం తీసుకరాబోతోందన్నారు. ఇందులో మొదటి మెట్టుగా జగనన్న పాల వెల్లువ పథకాన్ని పేవర్ లిస్టు చేయడం జరిగిందని రాబోయే కాలంలో స్వల్పకాలిక రుణాలు కూడా డిజిటలైజ్ చేయడానికి నాబార్డ్ వారి సహకారం తీసుకోవడం జరుగుతుందన్నారు. సహకార వ్యవస్థలో పారదర్శక తీసుకరావడానికి సెంట్రల్ గవర్నమెంట్ సౌజన్యంతో సహకార సంఘాలను కంప్యూటరీకరణ చేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ రుసుము చెల్లింపు సులభతరం చేయడం కోసం ఈ స్లాంపింగ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జగనన్న విద్యా దీవెన పథకాల కింద సున్నా బ్యాలెన్స్‌తో అకౌంట్ ఓపెన్ చేసుకున్న వారికి ఉచిత బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అతి తక్కువ సమయంలో అతి తక్కవ వడ్డీతో అత్యధిక విలువతో బంగారు ఆభరణాల తనఖాపై రుణాలు అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు పాలకవర్గసభ్యులు జనార్ధన్‌రెడ్డి, సిఇఒ రాంప్రసాద్, జిఎం సురేఖరాణి, డిజిఎం సుఖదేవ్‌బాబు, నాబార్డ్ డిడిఎం అనురాధ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ చెన్నకేశవులకు ఆత్మీయ సత్కారం

డాక్టర్ చెన్నకేశవులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి

కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాయదుర్గం నుంచి వయా.. కళ్యాణదుర్గం తుమకూరుకు రైలు మార్గం నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో చర్చించి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ నుంచి 250 కోట్లు రూపాయల నిధుల మంజూరు చేయడానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య కృషి చేశారు.

రాష్ట్రంలో తెలుగుదేశం గాలి విస్తోంది...కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న కాలువ , కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త: రాష్ట్రం వ్యాప్తంగా తెలుగుదుశం గాలి బలంగా వీస్తోందని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్న ఆకాంక్ష అన్ని వర్గాల వారిలో కనిపిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మిత్రపక్షం జనసేన కలిసి ఓబుళాపురం చెక్‌పోస్టు నుండి ఓబుళాపురం గ్రామం వరకు తెదేపా శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. జనసంద్రం మధ్య ఆగ్రామానికి చెందిన 150కుటుంబాల వారు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో మూడు నెలల వ్యవధిలో దాదాపుగా అయిదు వేల కుటుంబాలను కొత్తగా పార్టీలోకి చేర్చుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఓబుళాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి వార్‌వన్‌సైడ్ గా నడుస్తోందన్నారు. తాను ఏ గ్రామంలో పర్యటించినా ఉత్సాహంగా పార్టీలో చేరికలు జరుగుతున్నయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని సిఎంగా, రాయదుర్గంలలో కాలవ శ్రీనివాసులను ఎమ్మెల్యేగా గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారన్నారు. టిడిపి విజయంతోనే తమకు భవిష్యత్తు ఉంటుందని బీసీలు, దళితులు, మైనార్టీలు నమ్ముతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దుష్టపాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి నలుగురు రెడ్లకు రాసిచ్చారని ఆరోపించారు. జగన్‌రెడ్డి కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. తల్లిని, చెల్లిని తరిమేసిన దుర్మార్గుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, కూటని విజయాన్ని ఏ దుష్టశక్తి ఆపలేదని హెచ్చరించారు. ప్రజాబిమానం నిండుగా ఉన్న టిడిపి, జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో 165స్థానాలకు తగ్గకుండా విజయం సాధించడం ఖాయమని కాలవ శ్రీనివాసులు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు మంజునాథగౌడ్, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాదలూరు మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు గంగాధర, మొండే మల్లికార్జున, లాయర్ రామక్రిష్ణ, సోమన్నగౌడ, కోటి బసవ, వైస్ అంజినప్ప, కురుబ కేశప్ప, కోమరప్ప, మాకాసి వెంకటేశులు, నీలప్ప, తిమ్మారెడ్డి, శెట్టి, దేవ, దుర్గప్ప, బసప్ప, లాయర్ పంపాపతి, తాయప్ప, బసవరాజు, మహేష్, మాజీ సర్పంచ్ వెంకటేశులు, మాజీ ఎంపిటిసిలు గుండ్లపల్లి వెంకటేశులు, రాముడు, గోవిందరెడ్డి, దొడ్డిబసవ, తిప్పేస్వామి, రాజు, వన్నూరుస్వామి, వీరేష్, కొల్లారప్ప, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రపక్షం జనసేన, తెదేపా శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాలవ

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో గంధరగోలం..!

- ఎవరో ప్రైవేటు వ్యక్తి పెత్తనం చెలాయిస్తుండటంపై చెలరేగుతున్న దుమారం - అధికారిక ఉత్తర్వులు లేకుండా అజమాయిషీపై పలువురి తీవ్ర అభ్యంతరం - అత్యవసరంగా సమావేశమై చర్చించిన పాలకవర్గం, కొందరు డిపాజిటర్లు - ఆర్‌బీఐ, డీసీఓ నుండి ఉత్తర్వులు తెచ్చుకొని పెత్తనం చేయాలని సూచన - జిల్లా అధికారులు స్పందించకుంటే గొడవలు చెలరేగే అవకాశాలు

బ్యాంకులో సమావేశమై చర్చిస్తున్న అధ్యక్షుడు చంగల మహేష్, డైరెక్టర్లు, డిపాజిటర్లు

బ్యాంకును అభివృద్ధి చేస్తానని ఎలాంటి ఉత్తర్వులు లేకుండా పెత్తనం చేస్తున్న వ్యక్తి రహిమాన్

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో గంధరగోల పరిస్థితి కొనసాగుతోంది. బ్యాంకులో కనీసం సభ్యుడు కూడా కాని, ఎక్కడి నుంచో వచ్చిన ఒక ప్రైవేటు వ్యక్తి బ్యాంకు సీఈఓ తదితరులను తప్పించి మరొకరికి బాధ్యతలు అప్పగించి పాలన పరమైన నిర్ణయాలు తీసుకొంటూ అజమాయిషీ చెలాయించడంపై విమర్శలు, అభ్యంతరాలు వ్యక్తమైన క్రమంలో శనివారం బ్యాంకు అధ్యక్షులు చంగల మహేష్, ఇటీవలే అధ్యక్ష పదవికి రాజీనామాచేసిన సాదు కుళ్లాయిస్వామి, డైరెక్టర్లు ఎన్.వెంకటస్వామి, పెద్దకోట్ల రమేష్ తదితరులు పలువురు డిపాజిటర్లతో అత్యవసరంగా సమావేశమై చర్చించారు. అటు ఆర్‌బీఐ అధికారుల నుండిగాని, ఇటు డీసీఓ వద్ద నుండిగాని ఎలాంటి అనుమతుల ఉత్తర్వులు లేకుండా విశాఖపట్టణానికి చెందిన రహిమాన్ అనే వ్యక్తి బ్యాంకులో పెత్తనం చలాయించడంపై ఈ సందర్భంగా పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. బ్యాంకులో కనీసం సభ్యత్వం తీసుకోకుండా, షేర్ క్యాపిటల్ పెద్దకుండా కేవలం మాటలు చెప్పడమేంటని ప్రశ్నించారు. ఈ విషయమై విలేఖరులు సదరు వ్యక్తి రహిమాన్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ తాను బ్యాంకు డిపాజిటర్ల ఆహ్వానం మేరకే వచ్చి బ్యాంకును బాగు చేయాలని చర్యలు చేపట్టానని ఇందులో తన స్వార్థం లేదని అన్నారు. బ్యాంకులో అజమాయిషీ చలాయించేందుకు మీకు అధికారుల నుండి ఏవైనా ఉత్తర్వులు అందాయా అని ప్రశ్నించగా అలాంటివేమీ లేవని చెప్పుకొచ్చారు. అలాంటప్పుడు మీరు బ్యాంకు సీఈఓ వేదమూర్తిని తొలగించి మరొకరి బాధ్యతలు అప్పగించడానికి తీర్మాణం ఎలా చేస్తారని ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ తాను బ్యాంకు బాగు కోసమే కొన్ని మార్పులు చేశానని తనకు అవకాశం ఇస్తే బ్యాంకును ప్రభుత్వ రంగ జాతీయ బ్యాంకుల తరహాలో అభివృద్ధి చేస్తానని బుకాయించే ప్రయత్నం చేశారు. తాను చెబితే లక్షలు, కోట్లు షేర్ క్యాపిటల్ పెడతారని ఇక్కడి వారికి అభ్యంతరమైతే నేనేమీ చేయనని చెప్పుకొచ్చారు. ఎలాంటి అర్హత, అధికారంలేని వ్యక్తి బ్యాంకులో చేర్పులు మార్పులు ఎలా చేస్తారని మీరెందుకు చూస్తుండిపోయారని అధ్యక్షులు చంగల మహేష్‌ను విలేఖరులు వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఈ విషయమై స్పష్టత వస్తుందన్నారు. రహిమాన్ అనే వ్యక్తికి బ్యాంకులో సభ్యత్వం s లేదని స్పష్టం చేశారు. కాగా ఈ విషయమై జిల్లా సహకార అధికారులు స్పందించి బ్యాంకులో ప్రైవేటు వ్యక్తి పెత్తనంపై సరైన రీతిలో స్పందించని పక్షంలో పెద్దఎత్తున గొడవలు చెలరేగే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

ఇంటివద్దకే నిత్యవసరాలు సక్రమంగా పంపిణీ జరగాలి

- పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

- కొనకొండ్లలో ఎండీయూ వాహనం ద్వారా సరుకుల పంపిణీ ఆకస్మిక తనిఖీ

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రేషన్‌కార్డు లబ్దిదారులకు ఎండీయూ వాహనాల ద్వారా ఇంటివద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ జరుగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో శనివారం మధ్యాన్నం ఎండీయూ వాహనం ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీను జేసీ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనం వెంట వాలంటీర్ లేకపోవడాన్ని గమనించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ క్రమంలో జేసీ స్థానిక రేషన్ కార్డు లబ్దిదారులతో ఎండీయూ వాహనం ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతోందా అని ఆరా తీయగా బాగా జరుగుతోందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేసీ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఎండీయూ వాహనాలు వారికి నిర్ధేశించి గ్రామాలు, ప్రదేశాలకు వెళ్లి నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేసేలా పౌర సరఫరాల ఉప తహశీల్దార్, తహశీల్దార్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. తూకాల్లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా, సరుకులకు ప్రభుత్వం నిర్ధేశించిన మోత్తాలనే వసూళు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ విజయలలిత తదితరులు పాల్గొన్నారు.

కొనకొండ్ల గ్రామంలో ఎండీయూ వాహనాన్ని తనిఖీచేసి అధికారులకు సూచనలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

కాంగ్రెస్ శవాన్ని షర్మిలమ్మ మోస్తోంది

- ఆమె చంద్రబాబు ఉచ్చులో పడింది - మంత్రి పెద్దిరెడ్డి

హిందూపురంలో మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి

హిందూపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

షర్మిలమ్మ చంద్రబాబు ఉచ్చులో పడ్డారని, ఆమె ప్రతిపక్ష పార్టీలో వున్నందున రాజకీయ శత్రువుగానే తాము భావిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ వైసిపి పార్టీ ఏర్పడడానికి, ఆంధ్రప్రదేశ్ విడిపోవడానికి, నాడు జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ కావడానికి, వైఎస్ కుటుంబంలో కలతలు రావడానికి చంద్రబాబే కారణమన్నారు. ఏపిలో కాంగ్రెస్ పార్టీ చనిపోయిందని, కాంగ్రెస్ శవాన్ని ఆ నలుగురు మోస్తున్నారన్నారు. వారు రఘువీరారెడ్డి, షర్మిలమ్మ, కెవిపి రామచంద్రరావు, గిడుగు రుద్రరాజు అన్నారు. ఇంకా ఎవరైనా వుంటే కుండ పట్టుకోవడానికి పనికొస్తారన్నారు. అంతేకానీ ఇక్కడ కాంగ్రెస్ బదికేదిలేదు. బట్టకట్టేది లేదు, మేమంతా కాంగ్రెస్ నుండి వైసిపిలో చేరాము, కాంగ్రెస్‌ను ఏనాడో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కబ్జా చేసిందని అభివర్ణించారు. రెండు రోజుల పాటు హిందూపురం, మడకశిర నియోజవర్గాల్లో పర్యటించానని ఇక్కడ ప్రజల్లో స్పందన చూస్తే వైసిపి అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం కలిగిందని మంత్రి పేర్కొన్నారు.

సిద్ధం సభకు సన్నద్ధం కండి

- పోస్టర్లను ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో 56 నెలల పాలనలో జరిగిన మంచిని వివరించేందుకు నిర్వహిస్తున్న సిద్ధం భారీ బహిరంగ సభకు వైసీపీ శ్రేణులు సన్నద్ధం కావాలని అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని 21వ డివిజన్‌లో శనివారం ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలోభాగంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 56 నెలల పాలనలో అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను ప్రజలకు అందించారు. మీ కళ్లెదుట జరిగిన అభివృద్ధిని గుర్తించాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎంపి సీట్లు మా కొద్దంటున్న టిడిపి జిల్లా నేతలు

మొదటిపేజి తరువాయి... వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో అట్టడుగు స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేశానని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయ కేతనం ఎగురవేస్తానని ధీమా వ్యవక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వదంతులు మామూలేనని ప్రత్యర్థుల్ని ప్రజల్లో అపహాస్యం చేసేందుకు ఇలాంటివి పుట్టిస్తుంటారని ఆయన పేర్కొంటున్నారు. గతంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రాయదుర్గం వచ్చిన సందర్భంగా కొంతమంది విలేకరులు రాయదుర్గం అభ్యర్థి ఎవరుంటారని ప్రశ్నించగా కుప్పం రాయదుర్గం స్థానాల అభ్యర్థులను మేం ప్రకటించుకోవాలా మీరు ఏం మాట్లాడుతున్నారు. రాయదుర్గంలో కాలువ శ్రీనివాసులు కుప్పంలో చంద్రబాబు తప్ప ఇంకెవరు పోటీలో ఉంటారని చంద్రబాబు ఎదురు ప్రశ్న వేసిన విషయాన్ని కాలువ గుర్తుచేస్తూ రాయదుర్గం అభ్యర్థిగా నేనే ఉంటానని తప్పకుండా గెలుస్తానని పేర్కొంటున్నారు. అంతేకాకుండా పూర్తిగా వెనుకబడిన ప్రాంతమైన రాయదుర్గమును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనను చంద్రబాబు ఇక్కడకు పంపాడని అభివృద్ధి చేసేంత వరకు ఇక నుంచి వెళ్లే ప్రసక్తి లేదని ఆయన పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఉన్న పెనుకొండ టిడిపి ఇన్‌చార్జ్ బికె.పార్థసారథిని హిందూపురం పార్లమెంట్ స్థానం నుంచి పో టీకి దించేందుకు టిడిపి అధిష్టానం నిర్ణయించినట్లు పత్రికలలో వార్తలు వస్తున్న నేపథ్యంలో బికె.పార్థసారథి విలేకరుల సమావేశం నిర్వహించి పెనుకొండ నుంచి తానే పోటీలో ఉంటానని స్పష్టంచేశారు. ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గా పెనుకొండ నియోజకవర్గానికి తానే కొనసాగుతున్నానని ఇంకొకరిని ఇన్‌చార్జ్‌గా పెట్టలేదని గుర్తు చేస్తున్నారు. దాదాపు 20 ఏళ్లగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకునిగా ఏ తప్పుఉ చేయలేదని అలాంటప్పుడు పెనుకొండ నియోజకవర్గం నుంచి తనకు టికెట్టు దక్కకుండా ఎలా పోతుందని ప్రశ్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానని స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాయదుర్గం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్న కాల్వ శ్రీనివాసులకు అనంతపురం పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి తరపున, పెనుకొండ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ పోటీ చేయాలని భావిస్తున్న బికె.పార్థసారథిని హిందూపురం పార్లమెంట్‌కు టిడిపి తరపున పోటీ చేయించాలని ప్రయత్నాలను అధిష్టానం మొదలుపెట్టిందని వార్తలు సామాజిక మాధ్యమాల్లో, టీవీ ఛానళ్లలో గుప్పుమంటోంది. ఈ నెల 5వ తేదిన తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నందున రాయదుర్గం, పెనుకొండ అసెంబ్లీ స్థానాలపైనెలకొన్న సందిగ్ధంవీడే అవకాశం ఉందా లేదా ఆపేది ప్రశ్నార్థకంగా ఉంది. ఈ విషయంలో టిడిపి కార్యకర్తల్లో ఉత్కంఠత నెలకొంది. కాలువ, బికెలు అసెంబ్లీల అభ్యర్థులు అయితే లోక్ సభకు బరిలో దిగేది ఎవరన్నది తెలుగుదేశంలో చర్చనీయాంశంగా మారింది. ఎంపిసీట్లు మాకొద్దు బాబోయ్, ఎమ్మెల్యే సీట్లకే మేము వెళ్తామంటూ టిడిపి జిల్లా నేతలు చెబుతుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ భరితంగా ఉంది.

ప్రజా యుద్ధం జరుగుతోంది.. మీరే జగన్ గొంతుగా మారాలి

మొదటిపేజి తరువాయి... మీరే సాక్షులు అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని పట్టించుకోని పాలకులు, నేడు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ మీ ముందుకు వస్తున్నారని, నాడెందుకు అభివృద్ధి సంక్షేమాన్ని చేయలేక పోయారో ప్రశ్నించాలని మహిళలకు సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం మరోమారు కావాలంటే మీరంతా వైసీపా పాలనలో జరిగినవి ప్రజలకు వివరించి మరోసారి ఆదరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రూ.5.14 కోట్ల మెగా చెక్కును మహిళా సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్ర, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, ఎంపిడిఓ పుల్లయ్య, సర్పంచులు ఉదయ్, ఆశాబి, ఎంపిటిసిలు, సంధ్య, ఆశాజ్యోతి, నాగేంద్ర, మహబూబ్‌జాన్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, వైసీపీ రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, వైసీపీ నేతలు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, సత్యన్న, హజీవలి, చెన్నారెడ్డి, రహీం, దౌలా, అంజి, పురుషోత్తంరెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు అశోక్‌బాబు, ముత్యాలురెడ్డి, ఇదాయతుల్లా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

రాజకీయ లబ్ది కోసమే రైల్వే అండర్ బ్రిడ్జిపై దుష్ప్రచారం

- అవగాహన రాహిత్యంతో ఆరోపణలు చేయడం తగదు - నియోజకవర్గాన్ని చరిత్రలో చెప్పుకునేలా అభివృద్ధి చేశాం - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసమే రైల్వే అండర్ బ్రిడ్జిపై దుష్ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవగాహన రాహిత్యంతో ఆరోపణలు చేయడం తగదని సూచించారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని చరిత్రలో చెప్పుకునే అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విష ప్రచారానికి పూనుకున్నాయన్నారు. గుంతకల్లులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వాసుపత్రి రూపురేఖలు మారుస్తూ నూతన అధునిక భవనాలతో పాట్లు బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాసుపత్రికి డయాలసిస్ సెంటర్ కూడా మంజూరైందన్నారు. కసాపురంలో దళితులకు స్మశానవాటితో పాటు పట్టణంలో ముస్లిం మైనార్టీలకు కోట్ల విలువ చేసే స్మశానవాటిక కోసం కేటాయించామని తెలిపారు. రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించామన్నారు. గ్రామాల్లో 70 శాతం రోడ్లు వేశామని, పట్టణంలో 90 శాతం నీటి సమస్యను పరిష్కరించగలిగామన్నారు. టిడిపి హయాంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే స్థితి నుండి నేడు పట్టణ వాసులకు పుష్కలంగా తాగునీరు అందిస్తున్నా మన్నారు. అంతేకాకుండా దోనిముక్కల ప్రాంతంలో 6300 పట్టాలతో పాటు ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 25 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అండర్‌బ్రిడ్జి డిజైన్ కౌన్సిలర్లతో మాట్లాడిన తరువాతే రూపొందించా మని ఎమ్మెల్యే తెలిపారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు డిజైన్ మార్చడానికి అవకాశం వుండదని ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గతంలో అధికారం ఇచ్చినప్పుడు ఏమి చేయలేక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం నియోజకవర్గం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంకో పార్టీ అధ్యక్షురాలు బయలుదేరిందని ఆమె చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మగా మారిందని షర్మిలను ఉద్దేశించి ఆయన అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్‌మా జీవైర్మన్ జింకల రామాంజినేయులు, పార్టీ పట్టణాద్యక్షు లు సుంకప్ప, మార్కెట్‌యార్డుచైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, సింగిల్‌విండో అధ్యక్షులు సుంకిరెడ్డి, కౌన్సిలర్లు లింగన్న, మైనార్టీ నాయకులు నూర్‌నిజామీ, మౌలా, వార్డు ఇన్‌చార్జ్‌లు యల్లప్ప, మార్కెట్‌యార్డు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

మెగా డిఎస్‌సి కాదు...వైసిపి దగా డిఎస్‌సి

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

యువతను తప్పుదోవ పట్టించేందుకే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరోసారి యువతను మోసంచేసే మెగా డిఎస్‌సి పేరుతో ఆటలాడుతున్నారని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన పుట్టపర్తి తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్నందున నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేయాలని ముఖ్యమంత్రికుట్ర పన్నుతున్నారన్నారు. ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో 50,892 పోస్టులు ఖాళాగా ఉంటే 6100పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం మరో కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామనిచెప్పి ఆయన నాలుగున్నరయేళ్ళలో చేసిందిఏమీ లేదన్నారు. ప్రతియేటాజాబ్ క్యాలెండర్‌ను విడుదలచేసి 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యమాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలని, గంజాయిఉత్పత్తిలోనెంబర్1గా రాష్ట్రాన్ని నిలిపారనిఎద్దేవాచేశారు. కేవలం ముఖ్యమంత్రి సభకోసం ఇంటర్మీడి యట్ పరీక్షలు వాయిదావేయడం దారుణమన్నారు. తనసభకు బడి బస్సులను వాడుకోవడానికిఈ పరీక్షలు వాయిదా వేశారన్నారు. గంజాయి మాఫియాలో ఎపి సర్కార్ పెద్దల అండదండలు ఉన్నాయని, బయటపడుతోందన్నారు. జగన్ అనుసరిస్తున్న నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఓ యువతా మేలుకో..

- మీ భవిష్యత్తు మీ చేతిలో.. టిడిపి సీనియర్ నేత పిజెఆర్

అనంతపురం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బస్ అని ఆయన నొక్కే బటన్ తస్ అని య ఉవతి యువకుల్లారా మేలుకోవాలని మీ భవిష్యత్తు మీ చేతిలో ఉందనితెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అప్పటి ప్రతిక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత సీయం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా తెస్తామని యువతను ప్రలోభ పెట్టి నడిరోడ్డున యువతను నిలబెట్టి ధర్నాలు చేసి ప్రత్యేక హోదా తెస్తామని గద్దెనెక్కిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంతవరకు ప్రత్యేకహోదా ఊసేలేదన్నారు. వైసీపీపాలన ఐదుసంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కింత వరకు ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. జగన్‌రెడ్డి కేసులకు ప్రత్యేకహోదాను తాకట్టు పెట్టారన్నారు. ప్రతిసంవత్సరం జాబుక్యాలెండర్ విడుదల చేస్తామని సంవత్సరాలు మారుతున్నాయి కానీ జగన్ చెప్పిన జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదన్నారు. జగన్‌రెడ్డి ఉన్న పరిశ్రమలను తరిమికొట్టారన్నారు. బటన్ నొక్కడం అభివృద్ధి జరిగిందనడం సిగ్గు చేటు అన్నారు. జగన్ బటన్ నొక్కినప్పటికీ ఇంత వరకు మహిళలకు ఆసరా డబ్బులు అకౌంట్